www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
బుధవారం
23-04-2025
సంపుటి : 01 | సంచిక : 348 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్


డా|| కాచం సత్యనారాయణ
CMD

## జూన్ 14న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం

- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తోంది
- తెలుగు చిత్రాలను మాత్రమే కాదు.. ఉర్దూ చిత్రాలనూ ప్రోత్సహిస్తాం
- తెలంగాణ గుండె చప్పుడును తన పాటల ద్వారా విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క


2

## ఎస్ఎల్బీసీలో డేంజర్ జోన్‌లో మృతదేహాలు

- వెలికితీతకు బ్రేక్
- ప్రభుత్వం నిర్ణయం కోసం బాధిత కుటుంబాలు ఎదురుచూపు
- మృతదేహాల వెలికితీత ఎలా? అనేది ఈనెల 24న తేల్చనున్న టెక్నికల్ కమిటీ

**విశ్వంభర, అచ్చంపేట :** శ్రీశైలం ఎడమగట్టు సొరంగంలో జరిగిన ప్రమాదంలో మిగిలిన ఆరుగురి మృతదేహాల వెలికితీతకు బ్రేక్ పడింది. ఇప్పటివరకు 281 మీటర్లలో పేరుకుపోయిన మట్టి, బురద, శకలాలు, బండ రాళ్లు తదితర వాటిని తొలగించారు. లోకో ట్రైన్..,  **మిగతా2లో...**



## సీసీటీఎన్ఎస్‌పై
# దృష్టి పెట్టండి

- అధునాతన పద్ధతులను అందిపుచ్చుకోవాలి
- నేరస్తులను కనిపెట్టేందుకు ఈ ప్రాజెక్టులో నూతన పద్ధతులు ప్రవేశపెడుతున్నారు
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో డీజీపీ జితేందర్



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ అండ్ సిస్టమ్స్ (సీసీటీఎన్ఎస్) లో అవిష్కృతమవుతున్న అధునాతన పద్ధతులను అందిపుచ్చుకోవాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ పోలీస్..  **మిగతా2లో...**



# ఉగ్రవాదుల పాశవిక చర్య

## 27 మంది పర్యాటకులు మృతి
## 20మంది పరిస్థితి విషమం

- బైసరన్‌లో పర్యాటకులే లక్ష్యంగా దాడులు
- 40మందిని చుట్టుముట్టి విచక్షణ రహితంగా కాల్పులు
- కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు
- హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లిన బలగాలు
- గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలింపు
- కాల్పుల ఘటనతో నిర్మానుష్యంగా పహల్గాం వీధులు
- ఈ ఉగ్రదాడిలో హైదరాబాద్ వాసి మృతి..
- ఉగ్రదాడి బాధితులను పరామర్శించిన అమిత్ షా..
- ఉగ్రదాడిపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దిగ్భ్రాంతి

**జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడి దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. వేసవి సెలవుల వేళ విహారయాత్రకు వచ్చిన టూరిస్టులపై ఉగ్రమూకలు కాల్పులు జరపడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ కాల్పుల్లో మొత్తం 27 మంది టూరిస్టులు మృతిచెందారు. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాకారం. కశ్మీర్ టూరిస్టులపై కాల్పులు జరిపింది తామేనని టీఆర్ఎఫ్ సంస్థ ప్రకటించడం మరింత దుమారం రేపుతోంది.**

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యాటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. అనంతరం విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది... **మిగతా2లో...**

## ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా
# కలెక్టర్లు పనిచేయాలి

- నాలుగు మండలాల్లో 5,905 దరఖాస్తులు
- మే మొదటివారంలో మరో 28 మండలాల్లో భూభారతి పైలట్
- యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక
- ప్రతిసోమవారం బిల్లుల చెల్లింపు
- 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారి పర్యవేక్షణ
- ఎల్ఆర్ఎస్ గడువు పెంచబోం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



## తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో
# బాలికలదే పైచేయి

- మొదటి సంవత్సరం 65.96 శాతం, ద్వితీయ సంవత్సరం 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లాది మొదటి స్థానం
- ద్వితీయ సంవత్సరంలో టాప్‌లో ములుగు జిల్లా


2

## బండి సంజయ్‌పై తక్షణమే
# చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో హిందుత్వ వాదులు బీజేపీకే ఓటేయాలని ప్రకటన చేస్తున్నారు
- ఎన్నికల్లో హిందుత్వ ఎజెండా రాజ్యాంగానికి ప్రమాదం
- దీనిని ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేస్తా
- మంత్రి పొన్నం ప్రభాకర్

2



## రైతు ప్రయోజనాల పరిరక్షణకు
# సమగ్ర విత్తన చట్టం

- ఉమ్మడి రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో విత్తనచట్టంలో మార్పుల కోసం కొన్ని ప్రయత్నాలు జరిగాయి
- ఆ ప్రయత్నంతో బి.టి కాటన్ విత్తనం ధర రూ.1800 నుండి రూ.650 చేరుకుంది
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

2



## ఆగకుండా
# అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి


- వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
- రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి
- కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించాలి
- అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలి
- మంత్రి జూపల్లి కృష్ణారావు



3

## హిరోషిమా అసెంబ్లీని సందర్శించిన
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

3



## రేవంత్ రెడ్డి సీఎం పదవికి
# రాజీనామా చేయాలి

- లగచర్లలో పోలీసులు చేసిన దౌర్జన్యానికి బాధ్యత తీసుకోవాలి
- ఈ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్సీ సంచలన విషయాలు బయటపెట్టింది
- భూసేకరణ కూడా చట్ట విరుద్ధంగా జరిగిందని చెప్పింది
- రైతులను కొట్టి, శారీరకంగా హింసించారని దర్యాప్తు బృందం నిర్ధారించింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2

